జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబాబాద్
గురువారం 12-3-2026 పేజీలు : 5




# ఇంటర్ విద్యార్థులకు వెల్‌కమ్ కిట్లు

**- ప్రభుత్వానికి ప్రతిపాదనలు - కిట్‌లో రెండు జతల ఏకరూప దుస్తులు, పార్య, పుస్తకాలు, ఇతర సామగ్రి - ఆమోదిస్తే జూన్ 1 నుంచి అమలుకు సన్నాహాలు**

**మహబూబాబాద్, మార్చి 11**

ఇంటర్ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. ప్రైవేటుకు ధీటుగా బోధనను మెరుగుపచ్చడమే కాకుండా విద్యార్థుల ప్రవేశాలను పెంచడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వెల్‌కమ్ కిట్లు అందించాలని ఇంటర్ విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఇటీవల ప్రభుత్వానికి పలురకాల ప్రతిపాదనలు అందించింది. ప్రభుత్వం ఆమోదిస్తే వచ్చే విద్యాసంవత్సరం జూన్ 1వ తేదీనుంచి వెల్‌కమ్ కిట్లు అందించనున్నారు. వెల్‌కమ్ కిట్‌లో రెండు జతల ఏకరూప దుస్తులు, పార్య, పుస్తకాలు, రికార్డు పుస్తకాలతో పాటు అవసరమైన ఇతర వస్తువులు అందించనున్నారు. గురుకుల జూనియర్ కళాశాలల్లో చదివే వారికి ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఇస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారికి అందించడంలేదు. ప్రభుత్వ కళాశాలల్లో చేరేవారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు పేదవారే ఉంటున్నారు. యూనిఫాం, పలురకాల పుస్తకాలు కొనాలంటే తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోంది. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఇంటర్ విద్యార్థులకు వెల్‌కమ్ కిట్లు ఇవ్వాలని ప్రతిపాదించింది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించి ఇది అమలైతే జిల్లాలోని 11 కళాశాలల్లో దాదాపు మూడు వేలకు పైగా మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. దీంతో వచ్చే విద్యాసంవత్సరం ప్రవేశాలు పెరిగే అవకాశాముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల




**మహబూబాబాద్ మార్చి 11 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**

.. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్స్ నేడు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద విడుదల చేశారు. అనంతరం లి మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉమ్మగాని సత్యం,ముంజంపల్లి వీరన్నలులి మాట్లాడుతూ మార్చి 24,25 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు ప్రథమ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరై వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించనున్నారని వారు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ జిరాంజి పథకాన్ని తీసుకొచ్చి కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు పని దొరకకుండా చేసే కుట్ర చేశారని అన్నారు. చట్టానికి చట్టబద్ధత తో పాటుగా ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుందని జీ రాం జీ పథకంలో ఈ అవకాశం ఉండదని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే ఈ చట్టం అమలు నుండి తప్పించుకోవటానికి చేస్తున్న కుట్రలో భాగమేని వారు తెలిపారు. కనీస వేతనం వ్యవసాయ కార్మికులకు అమలు చేయాలని,వ్యవసాయ కార్మికులను గుర్తించి వారికి కార్మిక చట్టాలను ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని అన్నారు. వయసు మళ్లిన వ్యవసాయ కార్మికులకు కనిస పెన్షన్ పథకాన్ని అమలకు పూనుకోవాలని వారు కోరారు. ఇంకా వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను చేపట్టనున్నామని అన్నారు. కామారెడ్డి లో జరుగు ప్రథమ రాష్ట్ర మహాసభలలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు, కేజీ రామచందర్ తదితరులు ఈ మహాసభలలో ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బూర్గుల మోష,చిత్తారి పాపయ్య, సూరయ్య, రవి, సిరి, రాందాసు,అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళ సమాఖ్య కృషి పట్టుదల ప్రశంసనీయం

**ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు**

4 లో..



**తొర్రూరు, మార్చి 11 (ప్రజా జ్యోతి ):**

మహబూబాబాద్ జిల్లాలో ముఖ్య పట్టణమైన తొర్రూర్ లో 40 సంవత్సరాలుగా కళాసేవ చేస్తూ 14 వ సజాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు అన్నారు.

# మస్జిద్ కమిటీని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్

**తొర్రూరు, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మస్జిద్ కమిటీని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రకటించడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ మౌలానా పాషా,మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, కోశాధికారిగా మహమ్మద్ గౌస్ మైనోద్దీన్,కమిటీ మెంబర్స్ గా మమ్మద్ యాకుపాషా, ఎస్డి చాంద్ పాషా,మహమ్మద్ అబ్దుల్ గని,మహమ్మద్ ఎజాజ్, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం,మహమ్మద్ సలామ్ పాషాల ను ప్రకటించినట్లు నియామక పత్రాన్ని మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షుడు మౌలానా పాషా, ప్రధాన కార్యదర్శి అమీర్లు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూర్ జమా మస్జిద్ కమిటీని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్, సిఈవోకు, మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ కి కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మస్జిద్ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొంటూ జమా మస్జిద్ కు సంబంధించిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ పట్టణ మరియు మండలంలోని ముస్లిం



సోదరుల సంక్షేమం కోసం స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహాయ సహకారాలతో కృషి చేస్తామని తెలుపుతూ ముస్లిం సోదరులందరికీ కలుపుకొని ముందుకు వెళ్దామని అంటూ కమిటీ ఏర్పాటుకు పూర్తి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డికి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్టీసీ డ్రైవర్ షేక్ యాకూబ్ పాషా కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ అతని కుటుంబానికి కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

# అంబేద్కర్ నగర్ పాఠశాలలో ఘనంగా స్వయంపరిపాలన

**తొర్రూరు, మార్చి 11 (ప్రజా జ్యోతి ):** తొర్రూరు డివిజన్ కేంద్రశీ అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలోనేపిల్లల్లోనాయకత్వలక్షణాలతోపాటుగా,సృజనాత్మకత,ఒక పనిపట్ల బాధ్యత, అంకితభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలుదోహదపడతాయని,భావించి ఉపాధ్యాయులందరశీ విద్యార్థినీ,విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓగా మోహన్ నాథ్, ప్రధానోపాధ్యాయునిగా అభినయ్ తో పాటు,తెలుగు ఉపాధ్యాయులుగా రాహూల్, రాజ్ కమల్ కుమార్, తనూజ,ఆంగ్ల ఉపాధ్యాయులుగా రిషిక, సందేశ్,అక్షణ,నిఖిల్, గణిత ఉపాధ్యాయులుగా మహేష్,గణేష్,నిఖిల్ పరిసరాల విజ్ఞానం ఉపాధ్యాయులుగా ద్రైవిక్, సాగర్,శ్రేయసి,క్రీడల



ఉపాధ్యాయునిగా ఋత్విక్ తో పాటు,స్కావెంజర్ గా రాజేశ్వరి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, సునిత,సంధ్యారాణి,ప్రవీణ్ కుమార్,శిరీష,యమున, సతీష్ తదితరులతో పాటుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

## ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన

**కొత్తగూడ మార్చి 11 ప్రజాజ్యోతి :** గంగారం మండలంలో దారుణం చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో చేతికందిన పంట కాలి బూడిదయ్యింది. పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన రైతు గుండగాని రాజు తన ఎకరంన్నార పొలంలో సాగు చేసిన మొక్కజొన్న



పూర్తిగా కాలి బూడిదయ్యింది. అప్పులు తెచ్చి, ఎంతో కష్టపడి పండించిన పంట కళ్ళముందే కాలిపోతుంటే ఆ రైతు ఆవేదన వర్ణనాతీతంగా మారింది. సమాచారం అందుకున్న స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే పంట అంతా అగ్నికి

పంట కోసి జొన్నలు పట్టించేందుకు సిద్ధంగా ఉంది. అయితే, మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఆ పొలానికి నిప్పు పెట్టారు. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో పొలంలో కుప్పపోసి ఉన్న మొక్కజొన్న కంకి ఆహుతైపోయింది. శ్రమంతా బూడిద పాలు కావడంతో లక్ష రూపాయల పంట నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గూడూరు 11 మార్చి ప్రజా జ్యోతి గూడూరు మండలం

తేదీ:12 మార్చి వ రోజున నూతన సర్పంచులకు కలెక్టర్ . మంత్రివర్యులు శిక్షణ తరగతులు ఉన్నందున గౌరవ ఋూూ మహబూబాబాద్ ఆదేశానుసారము ఒకరోజు వాయిదా వేయడం జరిగింది .... అనగా 12 మార్చి జరగవలిసిన గ్రామ సభ తేదీ 13 మార్చి శుక్రవారం ఉదయం 11గం కి మార్చడము



జరిగినది .తేదీ:11 మార్చి సంత లీజుకు ఞ.ఞ లు సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీలో తీ న ు కో గ ల వ ు ు . గ్రా వ ు ప ం చా య ు తీ కార్యాలయం సర్పంచ్.వార్డ్ మెంబర్లు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గూడూరు మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మహబూబాబాద్ శాసనసభ్యులు



**గూడూరు 11 మార్చి ప్రజా జ్యోతి:** గూడూరు అభివృద్ధిని మెరుగుపరచడానికి నాలుగు నూతన ఎం ఏం జి ఎన్ ఆర్ ఈ జీఎస్ రోడ్లను సాంక్షన్ చేయడం జరిగింది ఈ రోడ్డు గూడూరు ఫారెస్ట్ ఆఫీసు ముందు నుండి బొద్రాయి వరకు 15 ఫీట్ల సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లిబీరం శ్రీపాల్ రెడ్డి. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లిచంటి స్వామి. జిల్లా మైనారిటీ సెల్ లిఎం డి రసూల్. బ్లాక్ కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి లిశివరాత్రి సంపత్. మండల కార్యదర్శి లిసూర గంగయ్య టౌన్ కార్యదర్శి లిసూర శ్రీను. గ్రామ పంచాయతీ సెక్రెటరీ అశోక్ ాాజు అఖిల్ . వార్డు సభ్యులు చీరబోయిన కుమార్. వాంకుడోత్ శ్రీనివాస్.గోనె శిరీష.వాంకుడోత్ మౌనిక. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల శ్రీను. పాపని శ్రీను. ధోని యాదగిరి. చీర బిక్షపతి. రాసామాల రాములు.పేరాల సురేందర్ వీణ షాజహాన్. తంగళ్ళపల్లి సునీల్. ఉట్ల రాజేష్ .బెతం లక్ష్మీనారాయణ.వంకుడోత్ సోమన్న. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడికాదు ఇష్టపడి చదివితే,విజయం మీదే

**-విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మనో వికాసం సాధించాలి.. లిమండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న**





**నెల్లికుదురు, మార్చి 11,(ప్రజా జ్యోతి):** ఇష్టపడి చదివితే విజయం మీదే అని మండల ప్రత్యేక అధికారి జి న ు గ ు మ ు రి య ు న్న అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్ (ఐఏ స్ ) ఆదేశాల ప్రకారం, నెల్లికు దురు మండలం లోని ఎస్. సి. బాలుర వసతి గృహన్ని సందర్శిం చారు. విద్యా,వసతి,భోజనసదుపాయాలనుపరిశీలించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారిమాట్లా డుతూ,విద్యా ర్థులను ఆత్మవిశ్వాసంతో చదువు లోముందుకు సాగాల న్నారు. మానసిక ఆరోగ్య, క్రీడలు,వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్యం అవగాహన చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్ర తను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటిం చాలన్నారు. తాజా వేడి వేడి ఆహారం అందించా లని, సకల చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల అభివృద్ధి కోసం నిర్విరా మంగా కృషి చేయాలని సూచించారు. అలాగే,జ్వరం,వాంతులు, విరేచనాలు వంటి లక్షణా లు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాల ను సంప్రదించాలని,స్వీయ చి కిత్స చేయరాదని అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ అధికారి ఎల్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు




**పెద్దవంగర మర్చి 11ప్రజాజ్యోతిః**
పదేళ్ల పాఠశాల ప్రయాణం వెలకట్టలేని స్నేహాలు కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంతోపాటు వడ్డే కొత్తపల్లి, బొమ్మకల్ గ్రామలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది.?9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్లు చెమర్చాయి. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థులు ఉద్వేగంగా ప్రసంగించారు.తరగతి గదిలో సందడి, ఆటస్థలంలో కేరింతలు, భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని వీడ్కోలు చెప్పుకున్నారు. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచివేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్ బంగారుమయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదు.. కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్, ఏఏపిసి చైర్మన్ స్వాతి,వార్డెన్, లింగన్నప్రధానోపాధ్యాయులు బుధరాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం,సదయ్య,తఖీ పాషా, ముఖేష్, అంజన్న,శ్రీధర్, గౌరీ శంకర్, రమేష్, సత్యం, సారయ్య, ప్రభాకర్, సువర్ణ, కరుణ, హైమ పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు పునాది"ప్రాథమిక విద్య"

**ఎస్సై రమేష్ బాబు**

**ఘనంగా మునిగేలవేడు యుపిఎస్ లో స్వయం పరిపాలన**

**నెల్లికుదురు, మార్చి 11, (ప్రజా జ్యోతి ) ః**
భవిష్యత్తుకు పునాది ప్రాథమిక విద్యగా భావించాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారంమండలం లోని మునిగల వీడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సెల్ఫ్ (స్వయం పరిపాలన) గవర్నమెంట్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు పాల్గొ ని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పునాదులే ప్రాథమిక పాఠశాలలని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. చిన్నతనం నుంచే విద్యతో సమాజ పరిస్థితులను మానవ సమాజ హక్కుల ను తెలుసుకోవటమే విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు వెంకటయ్య.సుధాకర్ యుగంధర్. గీత. కళ్యాణి.జ్యోతి. కవిత. ఉష.తెలంగాణ పాఠశాలల స్కావెంజర్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపల్లి సైదులు. సంగీత. తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## గూడూరు 11 మార్చి ప్రజా జ్యోతి గూడూరు మండల కేంద్రంలో బుధవారం రోజున చేసిన కార్యక్రమం

**గూడూరు 11 మార్చి ప్రజా జ్యోతిః**
గూడూరు మండల కేంద్రంలో బుధవారం రోజున చేసిన కార్యక్రమంలో భాగంగా పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సి పి ఎం గూడూరు కొత్తగూడ గంగారం ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఎం గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్ గూడూరు కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిత్యవసర ధరలు వంట గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై భారాన్నిమోపుతోందని కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ముడి సరుకు



ధరలు పెంచడం మూలంగా సిలిండర్ ధర 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్ ధర 115 రూపాయలు పెంచిందని అన్నారు గ్యాస్ ధరలు పెరగడం మూలంగా ప్రజలు వాడుకునే నిత్యవసర వస్తువులు ధరలు వారు విమర్శించారు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. వంట గ్యాస్ ధరలను పక్షం తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డూరి బ్రహ్మాచారి కోరంభాగ్య మన్యం మల్లేష్ వీరన్న రాములు వెంకన్న చారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకులను అలరిస్తూ ఆలోచింపచేస్తున్న నాటికలు

**-గంజాయి విక్రయిస్తే శిక్ష తప్పదని తెలిపిన నాటిక "తితీక్ష"**

**-గర్భస్థ శిశువు ఆడపిల్లను రక్షిద్దాం బ్రతకనిద్దామని తెలిపిన నాటిక**

**- "మరో పుత్తడిబొమ్మ"**





**తొర్రూరు , మార్చి 11 ( ప్రజా జ్యోతి ) ః**
తొర్రూరు డివిజన్ కేంద్రంలో చైతన్య కళా సమైక్య వారి ఆధ్వర్యంలో 14వ జాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ప్రేక్షకులను రన్యంపు చేస్తూ ఆలోచింపచేస్తున్నాయి మంగళవారం రాత్రి ప్రదర్శించిన "తితీక్ష "నాటిక భర్త సైనికుడిగా బార్డర్లో మరణించినప్పటికీ భర్తకు ఇచ్చిన మాట ప్రకారం కుమారుణ్ణి ఎంత ఉన్నస్తా స్థాయికి చేరుస్తానని మాట ఇస్తుంది కానీ కొడుకు గంజాయి అమ్ముతూ సమాజానికి చీడ పురుగులా తయారయ్యాడని, కొడుకు చేస్తున్నటువంటి అరాచకపు ఎంజాయ్ విక్రయానికి ఎంతో మంది యువకులు బలే కుటుంబాలకు కడుపు కోతకు గురయ్యాడని భావించి తన కొడుకును హత మారుస్తుంది ఈ నేపథ్యంలో తల్లి జైలు పాలవుతుంది తన అన్న ఆ తల్లిని విడిపించడానికి తన శిష్యుడైన లాయర్ ను మాట్లాడి కేసు వాదించి ఆ యువకుడు వివేకును నేనే హత్య చేశానని అన్నా చెల్లెలు వాదించుకుంటారు . అయితే తన కొడుకు ను హత్య చేయటం న్యాయమని ఆ తల్లి చెబుతుంది తన ఆత్మ రక్షణ కోసమే కాకుండా సమాజానికి చీడపురుగుల తయారైన తన కొడుకు మరణంతో ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని భావించాలని చెప్పడంతో న్యాయమూర్తి కూడా మానవతా దృక్పథంతో ఆలోచించి కేసును కొట్టేస్తాడు ఇందులో ఇల్లాలు , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అన్న పాత్రధారి , యువకుడు వివేక్ పాత్రధారి న్యాయవాది పాత్రలు తమ నటనలో జీవించారు ఈ ఒక్క నాటిక సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చింది."మరో పుత్తడిబొమ్మ" నాటక ప్రదర్శన .అదనపు కట్నాలకు ఆశపడి కొడుకు చేత వారి భార్యలకు విడాకులు ఇప్పించి మరో పెళ్లి చేయాలనుకున్న తండ్రిని , తన కడుపులో పుట్టే శిశువు ఆడపిల్ల అని తెలిసి తనని అబార్షన్ చేయించుకోమని ప్రతిఫలం చేస్తూ తన భర్త పెట్టే ఆగడాలను తన మామ మాట్లాడే సూటిపోటి మాటలకు తన పేరుపై ఉన్న ఆస్తిని మొత్తం తన కొడుకు కు తండ్రికి చెందాలని ప్రేరేపిస్తాడు ఈ నేపథ్యంలో కూతురు తండ్రి మొదటగా తన భార్యను కోల్పోతాడు నాటిక చివరి వరకు తన కూతురు అబార్షన్ చేయించుకోనని పోరాడుతుంది అబార్షన్ అయిన చేయించుకోవాలి లేదా ఆస్తిపస్తులైన తమ పేరుకు బందలేయించాలని తన మామ తెలపడంతో తన తండ్రి మారు తండ్రి అన్న నిజాన్ని తెలుసుకుని కూడా భరిస్తుంది చివరి ఆఖరి వరకు ఈ నిజాన్ని తెలుసుకోవడంతో ఆ తండ్రి తన కూతురు చేసుకున్నటువంటి భర్తను వియ్యంకుడిని పెట్రోల్ పోసి తగలబెడతాడు ఆడపిల్లను ఎదగనిద్దాం అని ఒక మంచి సందేశాత్మకంగా ఉన్న ఈ నాటిక కూడా ప్రేక్షకులను ఎంతో ఆలోచింపజేసింది. మొదటి నాటికకు రంగస్థలం అలంకరణతో పాటు వైవిధ్యమైన నటన ప్రదర్శించగా రెండోనాటికలో నటించిన పాత్రధారులు జీవించి నటనకు వన్నెతెచ్చారు ప్రేక్షకులు రెండు నాటికలకు హర్షద్వాణాలకు తెలియజేశారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 13న ఎంపిక పోటీలు

**కేసముద్రం, మార్చి 11 (ప్రజాజ్యోతి):**
క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు ఈనెల 13 వ తేదీ శుక్రవారం కేసముద్రం మండలానికి చెందిన విద్యార్థులకు కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల



విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ లోని క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు 12వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దీనికోసం టీజీఎస్ఎస్.తెలంగాణ.గౌట్ ఇన్.అనే వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 తేదీ మధ్య జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగావీడ్కోలు సమావేశం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న 7 వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి**




**కేసముద్రం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** కేసముద్రం మున్సిపాలిటీ 7వ వార్డ్ పరిధిలో ఉన్నటువంటి గవర్నమెంట్ హైస్కూల్ నందు జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరైన 7వ వార్డ్ కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,ఉజ్వల భవిష్యత్తు కోసం సాహసోపేతమైన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని ఆకాంక్షిస్తున్నాము.మీరు ఎంచుకున్న లక్ష్యాలను సాధించి, కీర్తి ప్రతిష్టలు పొందాలని ఆశిస్తూ,మీ ఉన్నత చదువులు మరియు భవిష్యత్తుకు ఆల్ ది బెస్ట్! పాఠశాల జీవితం ముగిసినా, మీ విజయ ప్రస్థానం ఇప్పుడే మొదలైంది.ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను .తరగతి గదులు,ఆటస్థలాలు మరియు స్నేహితులతో పంచుకున్న అద్భుతమైన క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.మీ భవిష్యత్తు ఈ జ్ఞాపకాలంత మధురంగా ఉండాలి!" మీరు ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని,కష్టపడి పని చేసి మీ కలలను నిజం చేసుకోవాలని కోరుకుంటున్నాను."మీరు నేర్చుకున్న విలువలు మరియు క్రమశిక్షణతో జీవితంలో రాణించండి.ఈ విద్యాసంస్థకు ఎప్పుడూ మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నాము."పాఠశాల వదిలి వెళ్తున్నా,ఇక్కడి స్నేహబంధాలను మరియు ఉపాధ్యాయుల బోధనలను మర్చిపోకండి.జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోండి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులురాజశేఖర్,పాఠశాలఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడేళ్ల పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలి

**-అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డా "అల్లం రమ**



**కేసముద్రం, మార్చి 11 (ప్రజాజ్యోతి):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో అంగన్వాడి సెంటర్లో బుధవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.ఆరోగ్య లక్ష్మీ కమిటీ చైర్మన్ గా డాక్టర్ అల్లం రమ ని మరియు గర్భిణీలు,బాలింతలు,పిల్లల తల్లిదండ్రుతో 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అల్లం రామనాగేశ్వర్ రావు మాట్లాడుతూ మూడేళ్ల పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను పౌష్టిక ఆహారంతో పాటు,ఆట పాటలతో,క్రమశిక్షణతో కూడిన విద్యా అందిస్తారు తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి రాజమణి,అరుణ, సీపీ డి అనసూర్య,ఆశ వర్కర్స్ సుజాత,నాగమణి, ఎం చంద్రకళ, శాంత,సింధు యాదవ్, ఎండి నగ్మా,జహీరా,మౌనిక,వెంకటలక్ష్మి,జి రోహిణి, భద్రమ్మ,ఉదయ, తదితరులు ఉన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి లోపల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

**-జల్లె జయరాజు సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి**



**కేసముద్రం, మార్చి 11(ప్రజాజ్యోతి):** రైల్వే అండర్ బ్రిడ్జి వెలుపల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి జల్లే జయరాజ్ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ పనులనిమిత్తంమండల కేంద్రానికి పాదాచారులు,వాహనదారులు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లోని రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణించాల్సి ఉన్నందున ప్రయాణికులకు పాదాచారులకు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ నుండి ట్రైన్ దిగిన పాదచారులు అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రావాలన్న అండర్ బ్రిడ్జిలోంచి రావాల్సి ఉంది. రాత్రి సమయంలో పాదచారులు రావాలంటే కరెంటు వెలుతురు లేక గత కొన్ని నెలల నుండి చిమ్మ చీకటి ఉన్నందువల్ల వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో ఏర్పాటు చేసిన విధంగా ఇప్పుడు కూడ అండర్ బ్రిడ్జి లోపల ప్రయాణికుల సౌకర్యార్థం కరెంటు లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులను కోరడమైనది.

# మరిపెడ జామా మసీదులో ఘనంగా దావత్-ఏ-ఇఫ్తార్ విందు



**మరిపెడ,మార్చి11(ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ కేంద్రంలోని జామా మసీదులో బుధవారం దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం,సహనానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుతూ సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరూ శాంతి, సహనంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,కౌన్సిలర్లు రమేష్,సురేష్,రాము,నీలా,కాంతమ్మ, కరణ్ సింగ్,మైనార్టీనాయకులుఅఫ్జల్,అప్సర్,హబీబుద్దీన్,అజీజ్,యాకుబ్ పాషా,భాషిత్ ఖాన్,అలువాల ఉపేందర్,గంధసిరి భిక్షపతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని దావత్-ఏ-ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# మహిళలు నిర్ణయాత్మకశక్తిగా మారాలి



**తొర్రూరు, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూర్నం రామనరసయ్య ఆధ్వర్యంలో మహిళప్రతినిధులు శోభారాణి, ముడుపు సరిత, వజిన పల్లి శైలజ, బోనగిరి జ్యోతి లను శాలువాలతో సత్కరించారు. జూట్ బ్యాగులను పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూమహిళా సాధికారత సాధ్యం కావాలంటే సొంతంగా నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. ప్రతీ మహిళా చదువుకొని తన కాళ్ల మీద తాను నిలబడాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందని వివరించారు. మహిళలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్, రేవంత్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, బోనగిరి శంకర్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ అజ్మీర రవి



**మరిపెడ,మార్చి11(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంఅజ్మీర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అజ్మీర్ తండా అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అజ్మీర రవి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు.టీహెచ్ఆర్ తీసుకునే చిన్నారుల తల్లులను పిలిచి మాట్లాడిన సర్పంచ్,గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు.అలాగే అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, మెనూ ప్రకారం వంటలు తయారు చేసే సమయంలో కూడా శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అజ్మీర విజయ పాల్గొన్నారు.

# డయాబెటిస్ రోగులకు ఉచిత ఇన్సులిన్,పింఛన్ కల్పించాలి

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్**



**మరిపెడ,మార్చి11(ప్రజా జ్యోతి):** డయాబెటిస్ టైప్-1 వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం ప్రతి నెల అవసరమైన ఇన్సులిన్ను ఉచితంగా అందించి,వారికి ప్రత్యేక పింఛన్ సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎండి అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చందర్ నాయక్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ..డయాబెటిస్ టైప్1 వ్యాధితో బాధపడుతున్న రోగులు జీవితాంతం ఇన్సులిన్పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు.ప్రస్తుతం ఒక రోగి ప్రతి నెల ఇన్సులిన్ ఇతర మందుల కోసం సుమారు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని,ఈ భారాన్ని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు భరించడం చాలాకష్టంగామారిందన్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రతి నెల అవసరమైన ఇన్సులిన్ను ఉచితంగా అందించడంతో పాటు,దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడుతున్న పేద రోగులకు ప్రత్యేక పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎల్లంపేట హైస్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





మరిపెడ, మార్చి 11 (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మానేపల్లి ఉమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. లక్ష్యంతో చదివితే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహం కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రం రాకేష్, కొంపెల్లి నాగరాజు, పెదగండి సాయిబాబు, దిండిగాల సాయిబాబు, దండే ఉమేష్, ఆవుల గోవర్ధన్, దండేబుచ్చిరాములు, కోనేటిసోమరాజు, పాటియాకన్నా, ఊర్లుగొండ మహేష్, దండే బద్రి, అలవాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ఉపాధ్యాయుల బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మరిపెడలో 8 కిలోల గంజాయి పట్టివేత

మరిపెడ, మార్చి 11 (ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 8 కిలోల ఎండు గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం జిల్లా అరకు ప్రాంతం నుండి గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి మరిపెడలో రహస్యంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ సీఐ హతిరం ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మరిపెడ అదనపు ఎస్సై టి. కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగ్‌లో సుమారు 8 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 4,20,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మరిపెడకు చెందిన లునవత్ ప్రవీణ్, బోడా కార్తీక్, బాణోత్ శివ, గార్ల మండలానికి చెందిన అభిషేక్‌తో పాటు ఒక మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయి మరియు ఒక చీా 160 తెలుపు రంగు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ నిందితులను విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుని కోర్టులో హాజరుపరచగా వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. సమాజంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ గంజాయి పట్టివేతలో కీలక పాత్ర పోషించిన మరిపెడ పోలీస్ సిబ్బంది ఉమ మహేశ్వరరావు, సాయి కిరణ్, నరేష్, శ్రీనివాస్, గణేష్, నాగేశ్వరరావులను సీఐ అభినందించారు.



# చైతన్య కళ సమాఖ్య కృషి పట్టుదల ప్రశంసనీయం

## ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు



తొర్రూరు, మార్చి 11 (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో ముఖ్య పట్టణమైన తొర్రూర్ లో 40 సంవత్సరాలుగా కళాసేవ చేస్తూ 14 వ సజాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు అన్నారు. మంగళవారం రాత్రి రెండో రోజున ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి నాటిక పోటీలను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్సీ రవీందర్రావు భావోద్వేగంతో మాట్లాడుతూ చిన్న పట్టణంగా ఉన్న తొర్రూర్ లో నాటిక పోటీలు నిర్వహించడం తనలో కసి రేకెత్తించిందని తాను కూడా కళాకారులను ప్రోత్సహించాలని సదుద్దేశంతో విజ్ఞాన భారతి కళా సమితిని నెలకొల్పి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జానపద కళాకారులను ఆహ్వానించి పోటీలు నిర్వహించానని అన్నారు. అందులో ఉన్న కష్టసుఖాలను అనుభవంలోకి తీసుకొని అదే మొదటి అదే చివరి కార్యక్రమం అని చెప్పారు. కానీ తొర్రూర్ లో ఉన్న చైతన్య కళా సమాఖ్య సభ్యులు ఐక్యంగా కళామ తల్లిని సేవ తరించి పునీతులు అవుతున్నారని, కళాకారులను నాటక కళ ను రక్షించే ప్రయత్నం గా మనసుపెట్టి బరువు, బాధ్యతలను మోస్తూ నాటిక కళ ను బతికిస్తున్న చైతన్య కళా సమాఖ్య కృషి, మీ త్యాగం ,సేవలకు సంఘీభావం తెలుపుతున్నని సమాఖ్య సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఏ కార్యక్రమానికి అయినా దాతలు ముందుకు వస్తారని శాశ్వతంగా ఇచ్చే వాళ్ళు కూడా ఉంటారని కానీ తొర్రూర్లో చైతన్య కళా సమైక్య శాశ్వత ప్రేక్షకులు కు ఉండటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తున్నందువల్లనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని అన్నారు కోట్లు ఖర్చుపెట్టినా ఖర్చు చేస్తున్న పలు సంఘాల ఆహ్వాన పత్రికలకు మిన్నగా చైతన్య కళా సమాఖ్య రూపొందించిన ఆహ్వాన పత్రికను తాను ఎక్కడ చూడలేదని ఆహ్వాన పత్రికను చూడగానే తన కళ్ళు చెమ్మగిల్లాయని ,కార్డు కన్నా మిన్నగా కార్యక్రమాలను అకుంఠిత భావం నిర్వహించడం ఎంతో గొప్పదని కళ శాశ్వతం మీరు చేస్తున్న సేవలు అజరామారమని చెప్పారు. నాటికకు పారితోషిక దాతగా విచ్చేసిన మహబూబాబాద్ కౌన్సిలర్ ముత్యం వెంకన్న గౌడ్ మాట్లాడుతూ తొర్రూరుకు నాకు ఎంతో కాలంగా పరిచయాలు సంబంధాలు ఉన్నాయని తాను కూడా ఒక కళాకారుడిని చిన్న వయసులోనే నాటికలు రూపొందించినదని ఇప్పటికీ కూడా నాటక కళను అభిమానిస్తానని తొర్రూర్ మిత్రులు అడగడంతోనే తాను నాటిక పోటీలకు రావడం జరిగిందని ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రవీందర్రావు మహబూబాబాద్ కౌన్సిలర్ ముఖ్య వెంకన్న గౌడ్ తొరూరు ఉద్యమ జేఏసీ కన్వీనర్ కల్వకొలను ప్రవీణ్ రాజు అసోసియేట్ ప్రెసిడెంట్ మంగళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్, సమాఖ్య కార్యదర్శి లేగల వెంకటరెడ్డి, ఇతర బాధ్యులు జనార్ధన్ రాజు, పట్నం శెట్టి శ్రీశైలం ఇమ్మడి రాంబాబు, భాస్కరాచారి లక్కీ డీవ్ ప్రోత్సాహకులు వజినపెల్లి వినయ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో సరదాగా గడిపిన ప్రభుత్వ విప్

## బాలుడై చిన్నారులతో మమేకమైన డాక్టర్ రాంచంద్రునాయక్



మరిపెడ, మార్చి 11 (ప్రజాజ్యోతి): మరిపెడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో భాగంగా చిన్నారులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. సాధారణంగా ప్రజా కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండే ప్రభుత్వ విప్ చిన్నారులను చూసి ఆనందంతో మురిసిపోయారు. చిన్నారులను ఎత్తుకొని ముద్దాడుతూ, వారితో మాట్లాడుతూ కొంతసేపు పిల్లల్లో కలిసిపోయారు. ఒరేయ్ డాక్టర్, ఒరేయ్ లీడర్.. అంటూ చిన్నారులతో సరదాగా మాట్లాడి వారిని ఉత్సాహపరిచారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తన పదవిని మరిచి సాధారణ వ్యక్తిలా చిన్నారులతో కలిసి మెట్లపై కూర్చొని వారితో ఆటలాడటం అక్కడి వారికి ఆకట్టుకుంది. పిల్లల అమాయకత్వాన్ని చూసి తాను కూడా బాలుడిలా మారిపోయిన ఎమ్మెల్యే అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**మరిపెడ,మార్చి11(ప్రజాజ్యోతి):**
మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతివిద్యార్థులకువీడ్కోలు సమావేశం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.అనంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో ఐదేళ్లు చదివి అనేక అనుభవాలను పొందిన తర్వాత పాఠశాలను వదిలి వెళ్లడం కొంత బాధ కలిగించినప్పటికీ,ఉన్నత చదువుల కోసం ముందుకు సాగడం ఆనందకరమని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పాఠశాల పేరు నిలబెట్టేలా కృషి చేయాలని కోరారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు.సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానం,వినయం,విధేయతలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.పరీక్షల మధ్య నాలుగు నుంచి ఐదు రోజుల విరామం ఉండడంతో ఆ సమయంలో సబ్జెక్టులపై పునశ్చరణ చేసి ఎక్కువ మార్కులు సాధించాలని సూచించారు.తదుపరి తొమ్మిదవ,పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో పొందిన అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్‌తో పాటు ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవుల,నెహ్రూ,స్వప్న, ప్రకాష్,శౌరి,రమేష్‌రెడ్డి,లెనిన్,ప్రసాదరావు,సారయ్య,సురేష్,బాబు రావు,అనిత, రాజకుమారి,భువనేశ్వరి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీయుసీఐ రాష్ట్ర తరగతులను జయప్రదం చెయ్యాలి



**తొర్రూరు, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):**
మార్చి 14,15 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరుగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్రరాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం తొర్రూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీ యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నదని,కార్మికులు తన శ్రమ శక్తిని అమ్ముకొని బతకడానికి కూడా పరిస్థితులను కల్పించకుండా వారు తమ జీతాల కోసం తమ పని పరిస్థితుల మెరుగు కోసం ఐక్యం కావాలనారు.పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని నాలుగులేబర్‌కోడ్స్‌ద్వారాకేంద్రప్రభుత్వంరద్దుచేస్తున్నదన్నారు.సంఘటితఅసంఘటిత కార్మికులకు జీవన భద్రత ఉద్యోగ భద్రత పని పరిస్థితుల మెరుగుకై పోరాటం మే మార్గం అన్నారు.భారత దేశంలో 45 కోట్ల కార్మిక వర్గం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సంఘటీతం కావాలని పిలుపునిచ్చారు.టియుసిఐ వివిధ రంగాల కార్మికులకు తమ సమస్యల పట్ల,హక్కుల గురించి అవగాహన కల్పించడానికి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మునిసిపల్,గ్రామపంచాయతీ,సింగరేణి,హోటల్స్, ఫ్యాక్టరీ, భవన నిర్మాణం, ఆటో,కేజీబీవీ,మోడల్ స్కూల్స్, రైస్ మిల్లులు,షాపు ఎంప్లాయిస్, హాస్పటల్ తదితర కార్మికులలో పని చేస్తూ అనేక హక్కులను పరిరక్షిస్తూఅనేకఅగ్రిమెంట్లు చేసి విజయాలు సాధించాం అని అన్నారు. ఇంకా అనేక సమస్య లపై కార్మికులను సమీకరించి పోరాడుతున్నదన్నారు.పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, ఎనిమిది గంటల పని దినం కావాలని పోరాడి సాధించుకున్న హక్కును కేంద్రం 12 గంటలకు మార్చడం చేస్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని టియుసిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. సూర్యాపేటలో జరిగే ఈ నెల 14,15 తేదీలలో జరిగే శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యు సి ఐ తొరూరు ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం పుల్లయ్య, ఎండి షరీఫ్, పాడియా బీకు ,అరవపల్లి వెంకన్న, మాచర్ల మురళి , గుండాల సోమ నరసయ్య , వడ్లకొండ లక్ష్మయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నరు.

# తనిఖీలతో హడలెత్తిస్తున్న కలెక్టర్ స్తబ్దత గల అధికారులూ జర జాగ్రత్త

**ప్రజల సమస్యలను విస్మరిస్తున్న అధికారులూ పనులలో నిమగ్నం కండి మహబూబాబాద్ కలెక్టర్ స్నేహ శబరిష్ తీరే వేరు**



**మహబూబాబాద్ మార్చి 11 ప్రజా జ్యోతిః**
జిల్లా ప్రతినిధి జిల్లాలోని అధికారులు అందరూ ప్రజల సమస్యల పట్ల నిమగ్నమై పని చేయాలని తనిఖీలతో మహబూబాబాద్ కలెక్టర్ స్నేహ శబరిష్ హడలెత్తిస్తున్నారు స్తబ్దత గల అధికారులు నిద్ర వీడి మీ మీ పనులలో నిమగ్నమై రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లాకు గుర్తింపు తేవాలనే దృఢ సంకల్పంతో ఆమె పనిచేస్తున్నారు జిల్లాలోని ప్రతి అధికారి పనిచేసినప్పుడే జిల్లా ముందంజలో ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు చదువులో విద్యార్థులు అత్యధికమైన మార్కులతో రాణించాలని అదేవిధంగా శానిటేషన్ ఆరోగ్యశాఖ వీటిపై ప్రత్యేక అధికారులతో పరిరక్షణ ఏర్పాటు చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 99 రోజుల ప్రజాపాలన జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద నీ బాధ్యత విస్మరించి నటువంటి అధికారుల పట్ల తీవ్ర తీవ్ర చర్యలు తీసుకోక తప్పదన్నారు జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు అకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజలకు పారదర్శకమైన వేగవంతమైన సేవలు అందించడంలో కీలకపాత్ర వహిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ కేసముద్రం కేజీబీవీ బయ్యారం మరిపెడ మహబూబాబాద్ నర్సింహు లపేట మండల కేంద్రాల్లోని మోడల్ స్కూల్ లను తనిఖీ చేసి స్వయంగా మాట్లాడుతూ చదువులో రాణిస్తేనే భవిష్యత్ బాగుంటుందని విద్యార్థులతోమమేకమై మాట్లాడారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**మహిళలు అన్ని రంగాల్లో ముందంజ**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్ మార్చి 11 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః**
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. పాఠశాలలో బాలికలను ప్రశ్నలు అడగడానికి, పోటీపడడానికి, నాయకత్వం వహించడానికి ప్రోత్సహించినప్పుడు అది ప్రారంభమవుతుందని, అలాగే సమాజంలో మహిళల భద్రత కేవలం వారి సమస్యగా మాత్రమే కాకుండా అందరి బాధ్యతగా భావించినప్పుడు అది నిజంగా ఆచరణలోకి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్ డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీమతి రజిత పాల్గొన్నారు. ఐసిడిఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సఖి సిబ్బంది, ఇతర జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

**కొత్తగూడ మార్చి 11ప్రజాజ్యోతిః**
కొత్తగూడ మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్ ఆకస్మికంగా పర్యటించారు.



స్థానిక బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన, పాఠశాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేసిన డీఈఓ, అకడమిక్ రికార్డులను మరియు పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఉపాధ్యాయులను ఆరా తీశారు.?అనంతరం, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. వడ్డించే ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూసి పరిశీలించిన ఆయన.. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని, పదవ తరగతి ఉత్తీర్ణత వంద శాతం సాధించి రాష్ట్రము లోనే జిల్లాను ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సందర్భంగా డీఈఓ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోమండల ఎంప్లాయిమెంట్ అధికారిని రజిత,ఎంఇఓ గుమ్మడి లక్ష్మినారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.